శారదాంబా శతకము

SL NO. 697

13658

శారదాంబా శతకము

అను

ప్రజాహృదయము

గ్రంథకర్త.

సత్తెనపల్లి హనుమంతరావు.

శ్రీ

శరభాంకశతకము.

[illegible] దయము.

[illegible] రాయ కవి రచితము

[illegible] శ్రీరామలింగేశ్వర [illegible] మిల్ వారి

ద్రవ్యసహాయ్యమున

స్వరాజ్య ముద్రాశాలయందు,

శ్రీ వేంకటసుబ్బారావుగారిచే

ముద్రింపఁబడి,

గ్రంథకర్తచే ప్రకటింపబడెను.

మొదటికూర్పు ౫౦౦ ప్రతులు.

[illegible] ౧.

వె. [illegible]

వంశవృక్షము



శ్రీశారదాంబాయైనమః

పీఠిక

గుణగ్రహణ పారీణులరగు చదువరులారా!

లోకములో గోవెలయే గొంతెత్తి పాడవలయునను నియమము లేదు. ఉన్నచో విచక్షణాదక్షుఁడగు సృష్టికర్త యన్నిఁటికి వాక్కునొసఁగియుండఁడు. ఆనియమము లోకుల స్వాధీనములో నున్నది, చిన్నలో, పెద్దలో. ఎవ్వరైననేమి! కాకి గానమాధుర్యమున కానందించువారును గలరు. అందరును గలకంఠపలుకులలో నొలుకు నానందము ననుభవింపలేరు. అందరికది లభ్యమును, రుచ్యమును గూడ కాదు. కావుననే లోకము భిన్నభిన్న రుచులకిలవాలమైనది. ఒరులయాసంద మెటులున్నను, నిర్వ్యాజదయాశాలియగు దేవాదిదేవుఁడొసఁగిన సాధనసామగ్రిని సార్థకపరచుకొని గ్రాహకులు ధన్యులగుట తమవిధి. ఆత్మీయభక్తిప్రసరణ్యగ్రహణమునకే యీశతకము రచింపఁబడినది. కనకనే ప్రాచీనశతకకర్తలయడుగు జాడలనుగాని, నవీనకవుల నూత్నపుఁబోకడలనుగాని కేవలమనుసరింపలేక పిల్లగంతు లిడుటయైనది. పిల్లిగంతులును తమ్మెందరు చప్పరింతురో యందరికిని ముడియగు వారి మెప్పులను గూడ గడింపగలవు. ఈపద్యములు సాధారణముగ దారినను చుచుఁ దోచక నిర్వికారుఁడగు భగవంతుని లీలలను, మానవుల రుచులను, కలిగతిని పరిహసించుచు వ్రాయఁబడినవి.

గాని తగినయట్టి హాస్యములు వ్రాసిన వాఁడను కాను. "హాస్యములు వ్రాయుట కష్టసాధ్యము లేమిటయ్యా!" యనకుడు. అవి అనుభవైక వేద్యములు. ఈ పాటకమునకు ప్రజాస్వామ్యమను నామాంతరముచే తెలుపుచు తోఁచి యాటులుండఁగ బూనను. ౯౯ వ పద్యములో వివరింపఁబడిన నాయకుని సమర్థత వాస్తవమైనది. అయిన సత్యస్మృతి నేనుగలిగియు నుల్లాసాపేక్ష నిశ్చయించి ప్రకటనమునకుఁ బూనికొల్పితిని.

కాంగ్రెసు దేశీయ మహాజన సభాసందర్భమున కలిగినవు వదోదరము పోవునప్పటికి నా బాల్యమిత్రులగు శ్రీయుత మిక్కిలినేని మాలెయ్యచౌదరిగారు చదువుట తటస్థించినది. నాకుగల గ్రంథముద్రణాపేక్ష నెగినయంత వారాశాపూరితవాగ్దానమునఁ బెరిఁగె. తరువాత కొన్నాళ్లకు ఉదారహృదయులగు శ్రీయుత కిన్నెగింటి వేంకయ్య చౌదరిగారికి కీతకమును వినిపించి [illegible] క్షేత్రమునఁ బడిన విత్తనము రిత్తవోవునా? వారును శ్రీమాలెయ్యగారి వాగ్దానము నానందమున నామోదించిరి. సజ్జనులెప్పుడును స్వీయలాభమునే జూడరు. పరకనే తాము వ్యవహరించుచున్న వైశమిల్ పేరనే ధర్మమును జరిపి ఫలమును భాగిస్వామ్యులకు పంచిరి. భాషాసంబంధమైనట్టియు శాశ్వతము లైనట్టియు నిట్టిధర్మము లెప్పుడును యీ మిల్లుపక్షమున జరుగుగాక! యని కోరుచున్నాను. ఈసందర్భమున శ్రీ రామలింగేశ్వర వైశమిల్లు వారికే సంతతముఁ గృతజ్ఞుఁడను. ఈగ్రంథప్రకటనమునకు పలువిధముల నాయపడిన బంధుమిత్రుల పేరెన్నుచుఁ బోయిన దెగదు. నాటివాగ్దా

నము నేటివరకు కార్యరూపము దాల్చకుండుటకు నామాంద్యమే కారణము. తాత్కాలికముగ నేను దుగ్గిరాల బోర్డు హైస్కూలు(సంఘికోన్నత పాఠశాల) నందాంధ్ర పాధ్యాయుడనుగ నుండుట తటస్థించిన కాలముననే దీనినచ్చునకొసగుటయు సంభవించుటచే నచ్చుతప్పులను గూడ సవరించుకొనజాలనైతిని. ముందుపుటలో గల సవరణపట్టికన చదువరులనుసరింప ప్రార్థితులు. ఇది ప్రారంభ ప్రయత్నమగుటచే నా తప్పులను మన్నింప చదువరులను వేడుచున్నాను. సహృదయులట్టివాటిని దెలుపుచో ముందు సవరించుకొందును.

భాషాభిమానులారా!

నేను సుప్రసిద్ధాంధ్ర పత్రికలకు వాచకీయ భాషా సాంఘికములను గురించి అప్పుడప్పుడు వ్రాసిన పద్యములొక పుస్తకముగ ప్రకటింపగోరుచున్నాను. కాన ద్రవ్య సాయమొసరింప దాతలను కోరుచున్నాను.

విధేయుడు,

రక్తాక్షి సంవత్సర
ఫాల్గుణ శు ౫ లు.
శుక్రవారము ౨౭-౨-౧౯౨౫

సత్తెనపల్లి హనుమంతరావు,
దుగ్గిరాల.

సవరణపట్టిక

పద్యముసంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౫	౭	దేశచరిత్రయా	సోస్వమాయిని గాక
౨౬	౭	యూన	యూన
౨౯	౧౧	ధ్యయన	ధ్యయన
౩౫	౧	మాత్రనే	మాత్రనే
౩౬	౧	ధనివం	ధనవం
౪౨	౫	బ్రాహ్మ్మ	బ్రాహ్మ్మల
	౬	బ్రాహ్మ్మలా	బ్రహ్మ్మలా
౪౩	౼	నాడుచు	లాడుచు
	౫	రూగిలబు	త్యాగిలబు
	౧౦	నొరరా	నొక్రా
౪౪	౧౦	మానిసు	మానసు
౪౫	౧	సుంర్రె	సుండె
	౯	కితిరులు	కితాలు
౫౮	౩	గట్టి	ట్టి
౬౧	౪	క్షీరా	క్షారా
౬౪		తేక్షిక	మేటిక
౭౭	౦	కుమతునై	కుమతల
౬౯	౧౧	పదవిజెంగటకొట్టు	ధగిగడగాటల
	౯	మందము	మందము
౮౧	౩	కత్రీగ వడె	కత్రీగాడు
౮౪	౩	వానును	వాసు
	౯	శులను	శులము
౮౫	౨	పగరాంర	పగకాంత
౮౯	౧౧	కంబుల	కంబులు
౭౨	౦	కోర్గణ	కోన్నత
౯౫	౭	సూసిం	ఎరిసిం

సీ॥ గణపతి నెదలోన ♦ గణుతించుచుండిన
జదువు నాయువులొసంగి ♦ సాకుచుండు
పరమేష్ఠి దలఁచిన ♦ గరుణించి యాతఁడు
పాయునిడ్డనదీ ♦ ర్ఘాయువొసఁగు
విష్ణుని ప్రార్థింప ♦ వేడ్కతో నఘముల
శిక్షించి, భక్తుల ♦ రక్షసేయు
నభవు నెప్పుడు నాత్మ ♦ నారాధనము సేయు
నణిమాది సిద్ధులు ♦ నాతఁడొసఁగు
తే॥ గీ॥ చదువు నాయువు నైశ్వర్య ♦ సంతతులను
సతత మొసఁగెదునీ దయా ♦ సాగరంబె
కానఁ దొలుత నె సిరుగొల్తు ♦ గావరావె!
సద్గుణకదంబ జగదంబ ♦ శారదాంబ! ౧

సీ॥ ముమ్మూర్తులను గన్న ♦ మోదమెల్కిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బెనేని
ముగురమ్మలను గన్న ♦ మోదమబ్బినయట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయెనేని;
దివ్యలోకంబుల ♦ దేజరిల్లిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బెనేని;
శిష్టత్వ మొనగూడి ♦ శ్రేయ మొదవినట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయెనేని;
గీ॥ ముగురు మూర్తుల మూటియు నా ♦ మూవురమ్మ
లాదిగాఁగల దివ్యుల ♦ యాదరంబు
లందినటు నాకు నీదర్శ ♦ నంబు దేవి!
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ!

సీ॥ ఈత నేర్వని యతం ♦ డేటి కీదిన యట్లు
కంఠమాధురి లేని ♦ గానరక్తి
అందని ఫలముల ♦ కెఱ్ఱెత్తిన యట్లు
పుణ్యమే మెఱుఁగని ♦ పురుషముక్తి
మాంచకమ్మకు సంతు ♦ మఫా గల్గినట్లుండు
బుంస్త్వహీనునికైన ♦ పొలతిరక్తి
ఉరుబేశూన్యుని ♦ యౌ ధత్వ మట్లుండు
సిలపేదకును గల ♦ యుంపిసక్తి
తే॥ గీ॥ అక్షైసాహిత్య పాండిత్య ♦ మసలు లేని
కవుల గతిగూడ దయతోడ ♦ గనుము తల్లి
భక్తి ప్రాధాన్య మగుగాదె? ♦ శక్తినియవె
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౪

సీ॥ పద్య ప్రబంధమా? ♦ గద్య ప్రబంధమా?
నాటకంబా యిది? ♦ నవల యగునొ?
కథలపుట్టయొ లేక ♦ గానధోరణియౌన?
వ్యాసమా గాకున్న ♦ యేసుకథయొ?
వార్తలందించెడు ♦ వారపత్రికయౌన
చిత్తరువుల జూపు ♦ పొత్తమ యిద?
పౌరాణికంబౌన ♦ భారతగాథయా?
దేశచరిత్రయా? ♦ హాస్యమౌన?
గీ॥ యేటికీ శతకంబు మే ♦ మిపుడు చదువఁ
గలదె లాభంబు? ♦ మాకంచు కలతఁజెందు
నాగరకులకు చదువ వను ♦ వాగమొసఁగు
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫

సీ॥ పర్వతవర్ధని ♦ పదిలంబుగానందు
సేతుసమీపస్థ ♦ సీమలందు
నలివేలు మంగతా ♦ నెలమివసించును
వేంకటాచలదివ్య ♦ వీధులందు
కనకదుర్గాదేవి ♦ కాపురం బొనరించు
కృష్ణవేణీప్రాంత ♦ గిరులయందు
అన్నపూర్ణాంబిక ♦ యధివసించుచునుండు
జాహ్నవీ పరిసర ♦ స్థలములందు
గీ॥ తల్లి! నీసుస్వరూపంబు ♦ తావకీన
ప్రతిభ లేనట్టి రిక్తమౌ ♦ ప్రాంతమేది?
ఇందునందున నెందున ♦ నీవుగాదె
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ గడ్డిపోచను నల ♦ ఘనవజ్రమందున
దారుపులోనను ♦ మేరువందు
పూలను, పిందల ♦ పొలుపగు ఫలముల
గాలియందగ్నిలో ♦ కడలిలోన
చలిచీమలోనను ♦ సామజంబందున
ఇనమండలంబున ♦ ఇందునందు
వాలలోపలమరి ♦ పాషాణమందున
జనపదంబుల బెను ♦ వనములందు
గీ॥ మృగములందు, ఖగముల ♦ బన్నగములందు
మనుజులందున క్రిములలో ♦ ననవరతము
వెలయు, నీసుస్వరూపమే ♦ నెలమిదలతు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ అంబుధికన్య నీ ♦ కత్తగారగుగదా
మాకులోటేమింక? ♦ మాతజగతి
సృష్టిశిక్షణభార ♦ ధూర్వహుండగుహరి
మామ నీకగు గద్దె ♦ మాకుకొఱత?
వేదాధికారి నీ ♦ విభుడేయయ్యెనుగదా
యేమితక్కువమాకు ♦ నిలనుతల్లి!
విద్యాధికారాన ♦ వెలయుచుండితివీవె
లోపంబు మాకేమి ♦ లోకమాత?
గీ॥ యిహపరంబు లొసఁగుదు ♦ వీవుకాన
ముక్తి యరచేతిదగునిదు ♦ భక్తతతికి
నేగమేమున్న సైరించి ♦ దారిజూపు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ జగతియందేటికి ♦ జన్మించితిమిమేము?
జన్మమేరీతిని ♦ సఫలతగన?
దారపుత్రాదుల ♦ తగులంబు విడుటెట్లు?
ధనధాన్యములకాంక్ష ♦ తప్పుటెట్లు?
దేహాభిమానంబు ♦ దెగగోయుటేరీతి
అడగుటెట్లో తల్లి! ♦ అహము మాకు?
ఐహిక వాంఛలు ♦ యుడిగించుటదెట్లో
యాముష్మికసుఖంబు ♦ లలముటెట్లో?
గీ॥ ఈషణాపాశ సుడిబడి ♦ దోషకుండ
మందుబడు మమ్మురక్షింప ♦ ముందునిలచి
చేయునందించి నీలోన ♦ చేర్చుకొమ్మ
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౮

శ్రీ

శారదాంబాశతకము.

ప్రజ[illegible]దయము.

సత్తెనపల్లి [illegible] రాయ విరచితము.

దుగ్గిరాల శ్రీరామలింగేశ్వర రైస్‌మిల్ వారి

ద్రవ్యసహాయ్యమున

స్వరాజ్య ముద్రాశాలయందు,

కొల్లి వేంకటసుబ్బారావుగారిచే

ముద్రింపఁబడి,

గ్రంథకర్తచే ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు ౫౦౦ ప్రతులు.

దుగ్గిరాల.

వెల. రు. ౦-౪-౦

వంశపరంపర


లింగయ్యగారు
౧ బాపయ్యగారు
4 లక్ష్మీనారాయణగారు
3 కాంతయ్యగారు
లింగయ్యగారు
పేరయ్యగారు
3 లక్ష్మీనారాయణగారు
వెంకటరామయ్య

[illegible]

సీ॥ బాల్య మానందాబ్ధి ♦ బడిపోవు నావల
కౌమార మాటల ♦ గడచుచుండు
యౌవనంబున మోహ ♦ మావహిల్లుచు నుండు
వార్ధక్యమున శక్తి ♦ వాడిపోవు
ఐశ్వర్య మింతంత ♦ మనుజుల పాల్సేయు
లేమిడి తలపైకి ♦ లేవనీదు
దేహ దార్ఢ్యంబాత్మ ♦ దీప్తి ననూ్మలించు
నీరసస్థితి దేని ♦ నోరసిడు
తే॥ ఏవయస్సున, నేదశ ♦ నెట్టి సమయ
మందు నిను మది దలచుచు ♦ నుందు నమ్మ!
కలిని మముబ్రోవంగ భక్తి సం ♦ కలితులగుచు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౧౭

సీ॥ ఆలుబిడ్డలు భ్రాత ♦ లాప్తులు పరిజను
లంత్యకాలంబున ♦ కడ్డురారు
ధనధాన్యరాసులు ♦ ధైర్యప్రతాపముల్
మరణింపకుండగా ♦ మాన్పలేవు
బిరుదు లుద్యోగాలు ♦ భేషజాడంబలు
నవసాన దశకేవి ♦ యడ్డురావు
ఇండ్లు మిద్దెలు మేడ ♦ లీనాము లానంద
వనము లంత్యానకు ♦ బనికిరావు
తే॥ పటికి తుచ్ఛ భ్రాంతులు ♦ యెప్పుడైన
నీపదధ్యానమేగదా ♦ నిత్యపదవి;
యైహికాముష్మికంబుల ♦ కాస్పదంబు
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౮

సీ॥ సంతానాభివృద్ధికై ♦ వనితను పెండ్లాడి
కాంక్షించి మించిన ♦ కన్నతండ్రి
గోత్రాభివృద్ధికై ♦ కొడుకులఁ గని చాల
కరుణతోఁ బెంచిన ♦ కన్నతండ్రి
కులగౌరవాధిక్య ♦ ముల రక్షసేయుచు
కష్టాలకోర్చిన ♦ కన్నతండ్రి
నిస్సారసంసార ♦ నీరధినుండియు
గడతేరఁగోరెడు ♦ కన్నతండ్రి
తే॥ అట్టి మమ్ముఁగన్న తండ్రికే ♦ మట్టుతుదకు
భక్తి, భయ, గౌరవోచిత ♦ భావమునను
సేవలను జేయవలయునో ♦ చెప్పుమమ్మ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౦

సీ॥ రాజరోగంబున ♦ రాపిడి పడువారు
భూతరోగంబున ♦ బొగులువారు
నేత్రరోగంబున ♦ నీరసించెడువారు
వ్రణబాధ వలనను ♦ వనరువారు
సుఖసంకటంబుల ♦ సృక్కుచుండెడువారు
సంగ్రస్తై కల్యాన ♦ క్రుంగువారు
దోషాల నొసరించి ♦ దురపిల్లువారును
ఘనమనోవ్యాధిచే ♦ గ్రాగువారు
గీ॥ నగుచు కృశియించి కృశియించి ♦ బొగులుచుంద్రు
కాని భవదీయ రమణీయ ♦ మానసీయ
చరిత సంస్మరణంబును ♦ సలుపరెవరు
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౧

సీ॥ తల్లిదండ్రులనెందు ♦ దద్దయు భక్తితో
సేవించుచుండుట ♦ పావనంబు
గురుజనంబులఁగన్న ♦ గరిమలు జోడించి
వినయమ్ముఁ జూపుట ♦ ఘనతరంబు
జీవకోటిని కృపా ♦ భావంబు తోడను
వీక్షించు చుండుట ♦ మోక్షదంబు
మాతృదేశోద్ధార ♦ మహిత కృత్యంబుల
వర్తించుచుండుట ♦ కీర్తిదంబు
గీ॥ మాతపితలను గురువుల ♦ మాతృదేశ
సేవకాళిని సతతంబు ♦ బ్రోవఁగల్గు
నతని నడవడి గదనీకు ♦ హితకరంబు
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౨

సీ॥ వేదభాషలలోన ♦ వెలలేని ఘనయుక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
వేదమయాచార ♦ విధులలో ఘనశక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
గురువృద్ధ భక్తియం ♦ దురుతరంబగు రక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
ఆర్యుల సాంప్రదా ♦ యాదులందున ముక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
గీ॥ అనుచు మాభారతీయుల ♦ కహరహంబు
బోధలొనరించి వృద్ధికి ♦ బోవునట్లు
దయను వీక్షించి రక్షించు ♦ తల్లి మమ్ము
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౨౩

సీ॥ నీసేవచేతనే ♦ నిఖిల మానవలోక
మత్యంత తేజంబు ♦ నరసియుంట
నీపదధ్యానంపు ♦ నియమము వలననే
యఖిల జనంబాత్మ ♦ నరసికొనుట
నీభజనాభ్యాస ♦ నియతిచేత నెగదా
ప్రజల కానందంబు ♦ ప్రాప్తిగనుట
నీదు సందర్శనా ♦ మోదముతోటనె గదా
జనులు సౌఖ్యంబుల ♦ మనుచునుంట
గీ॥ అరయ నీభక్తిపరులయి ♦ వరలుచుంట
నిత్య సంతృప్తిచే నరుల్ ♦ నెగడుచుండి
రట్టినీరక్షకిడుదునే ♦ నంజలులను
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౮

సీ॥ పూర్ణ యౌవనభాగ్య ♦ భోగుడైనను నేమి;
సరస వాక్చాతురి ♦ నరయకున్న
రూప రేఖ విలాస ♦ రూఢుడైనను నేమి,
నీతి విద్యలగతు ♦ లెరుగకున్న
ధనదాన్య విభవని ♦ ధానుడైనను నేమి,
దాతృత్వ మిసుమంత ♦ దవులకున్న
రాజ రాజై భువి ♦ రాజిల్లగా నేమి.
పౌరుషౌదార్యముల్ ♦ బడయకున్న
గీ॥ బలము రూపము నైశ్వర్య ♦ ప్రాభవంబు
లుండి ఫలమేమి, భవదీయ ♦ దండిభక్తి
లేకయుండిన జనులకు ♦ లేదుముక్తి
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౯

శ్రీగాంగాంబాయై నమః

పీఠిక

గుణగ్రహణపారీణులగు చదువరులారా!

లోకములో గొప్పవానిగా నెంచవలయునను నియమము లేదు. ఉన్నచో విచక్షణాదక్షు డగు స్వప్రకృతి యున్నంతటికి వాక్కు పోరియుండదు. ఆనియమము లోకుల స్వాధీనములో నున్నది, పన్నులో, పద్దులో. ఎవరు కనేమి! కాకి గానమును మాధుర్యముగా నానందించువారును గలరు. అందరును గలసి కంఠపలుకులలో నొలుకు నానందము ననుభవింప లేరు. అందరికది సాధ్యమును, దుస్సాధ్యమును గూడ కాదు. కావున నీ లోకము భిన్నభిన్న రుచులకు నిలయమైనది. ఒకరి మీ సందర్భ మెటులున్నను, పిశాచపదమునకు లియగు దేవాదేవు చూపునట్టి సాధనసామగ్రిని సాధకపరచుకొని గ్రాహకులు ధన్యులగుట విధి. ఆస్తికనాస్తికవాదనములకే యుగానికి నిమిత్తము నిలువబడినది. కనుకనే ప్రాచీన లౌకిక కవియత్రి యగు బాపడినను గాని, నవీనకవుల నూతనపద్ధతిని గాని కేవలమును గ్రహింపలేక పిచ్చిగంతులు వేయుట సైనది. పిచ్చిగంతులును తొమ్మిం వరు చప్పరింతలో యందరికి మనోడియగు వారి మెప్పులను గూడ పొందగలవు. ఉపన్యాసములు సాధారణముగ దారిని చూచుచుం దోచని నిర్వికారుడగు భగవంతుని లీలలను, మహా నుభావుల మహిమలను, కలిగిన సందర్భోచితముగా వ్రాయబడినవి

గాని తగినయట్టిహాసముతో వ్రాసిన కావు. "పద్యములు వ్రాయుట కట్టిహాసము లేమిటయ్యా!" యని యనుదును. అవి అనుభవైక వేద్యములు. ఈనాటకమునకు ప్రజాహ్వానీయమను నామాంతరముచితముగ తోచి యాటులుంచితిని. ౯౯ వ పద్యములో వివరింపబడిన నాయకసమర్థత వాస్తవమైనది. అయిన సత్యాన్వేషకులైన యనుశ్వాసహామే సమస్తైక ప్రకటనమునకు బుద్ధి కొల్పినది.

కాకినాడ దేశీయ మహాజన సభాసందర్శనమున కలిగిన పుణ్యఫలము వలసపోకకు నాబాల్యమిత్రులగు శ్రీయుత మిక్కిలినేని మహాలయ్యచౌదరిగారు చదువుల తటస్థించినది. నాకుగల గ్రంథముద్రణాపేక్ష నెఱిగినయంత వారాశాపూరితవాగ్దానమునొసగిరి. తరువాత కొన్నాళ్లకు ఉదారహృదయులగు శ్రీయుత కన్నెగంటి వేంకయ్య చౌదరిగారికి కీర్తనమును వినిపించితిని. నాస్తోత్రము బడిసిన నిత్తనముర త్తవోవునా? వారును శ్రీమహాలయ్యగారి వాగ్దానము నానందమున నామోదించిరి. సజ్జనులెప్పుడును స్వీయలాభమునే జూడరు. కనుకనే తాము వ్యవహరించుచున్న రైసుమిల్ పేరనే ధర్మమును జరిపి ఫలమును భాగస్వాములకు పంచిరి. భాషాసంబంధమైనట్టియు శాశ్వతము లైనట్టియు నిట్టిధర్మము లెప్పుడును యీమిల్లుపక్షమున జరుగుగాక! యని కోరుచున్నాను. ఈసందర్భమున శ్రీరామలింగేశ్వర రైసుమిల్లు వారికే నంతయుఁ గృతజ్ఞుడను. ఈగ్రంథప్రకటనమునకు పలువిధముల సాయపడిన బంధుమిత్రుల మేలెన్నడును మరువ తగినది కాదు. నాటివాగ్దా

నము నేటివరకు కావ్యరూపము దాల్చకుండుటకు నామాం
ద్యమే కారణము. తాత్కాలికముగ నేను దుగ్గిరాల బోర్డు
హైస్కూలు(సాంఘికోన్నత పాఠశాల) నందాంధ్ర పాధ్యా
యుడనుగ నుండుట తటస్థించిన కాలముననే దీనినచ్చునకొస
గుటయు సంభవించుటచే నచ్చుతప్పులను కూడ సవరించుకొ
నజాలనైతిని. ముందు పుటలలో గల సవరణపట్టికను చదువరు
లనుసరింప ప్రార్థితులు. ఇది ప్రారంభ ప్రయత్నమగుటచే నా
తప్పులను మన్నింప చదువరులను వేడుచున్నాను. సహృదయు
లట్టివాటిని దెలుపుచో ముందు సవరించుకొందును.

భాషాభిమానులారా!

నేను సుప్రసిద్ధాంధ్ర పత్రికలకు వాచకీయ భాషా
సాంఘికములను గురించి అప్పుడప్పుడు వ్రాసిన పద్యము
లొక పుస్తకముగ ప్రకటింపగోరుచున్నాను. కాన ద్రవ్య సా
యమొనరింప దాతలను కోరుచున్నాను.

విధేయుడు.

సత్తెనపల్లి హనుమంతరావు,
దుగ్గిరాల.

రక్తాక్షి సంవత్సర
ఫాల్గుణ శు ౧౫ లు.
శుక్రవారము ౨౩-౩-౧౯౨౫

సవరణపట్టిక

పుటసంఖ్య.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౫	౮	దేశచరిత్రయూ	సోమ్యమాయెనుగాక
౨౬	౮	యూన	యూస
౨౯	౧	ధ్యయస	ధ్యయన
౩౫	౧	మాత్రినే	మాత్రినే
౩౬	౧	స్నిపం	స్నపం
౪౨	౫	బ్రాహ్మ్రణ	బ్రాహ్మణు
	౬	బ్రాహ్మలా	బ్రాహ్మలా
౪౩	౩	నాడుచు	లాడుచు
	౫	యూనిబు	త్యాగిబు
	౧౦	నోకరోగ	నోక్రూరి
౪౪	౧౦	మానిసు	మానిసు
౪౫	౧	నం[illegible]	నంచే
	౬	కెలియాలు	కెలాలు
౫౩	౭	నట్టి	నట్టు
౬౧	౪	క్షిగ	ఘ్రా
౬౪	[illegible]	నేతికి	మేతికి
౬౮	౦	కుమారుతై	కుమారై
౬౯	౧	పరవిశేంగటుకొట్టు	భక్తిని[illegible]
	౯	మందము	మందము
౭౧	౭	కిక్షినాయకుడు	కిక్షుణాయకుడు
౭౪	౭	వానిను	వాను
	౯	తులను	తులను
౭౫	౨	పరగాంతి	పరకాంత
౭౯	౧౧	కంబుల	కంబులు
౮౨	౧౦	శ్లోకంగణ	శ్లోస్తుతి
౯౫	౮	సాసిం	సాసించ

శ్రీ

శారదాంబాయైనమః

శారదాంబా శతకము.

సీ॥ శ్రీమించు భారత ◆ క్షితికి బూజ్యంబవు
గావె! శారదాంబ! ◆ జ్ఞానబింబ!
పావనంబగు నీదు ◆ సేవ గావలెనంచు
కోరుదు నెదలోన ◆ గుణనిధాన
దేవ మానవకోటిఁ ◆ గావఁజాలుదుసుమ్మ
నిను దలంచుచు నుందు ◆ దును నిజమ్ము
అఖిలార్య జనులు ని ◆ న్నారాధనము జేసి
కృతకృత్యులగుచు దు ◆ ర్గతులఁ బాసి
గీ॥ ధన్యతములయి, పుణ్యులు ◆ గణ్యులగుచు
ముక్తి గను టెల్ల నిన్నను ◆ రక్తితోడ
గొలుచుకతనన గాదని ◆ దొలుత గొలుతు
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౧

సీ॥ గణపతి నెదలోన ♦ బ్రణుతించుచుండిన
జదువు నాముల్లోసంగి ♦ సాకుచుండు
పరమేష్ఠి దలఁచిన ♦ గరుణించి యాతండు
వాయుసిద్ధిని దీ ♦ ర్ఘాయువొసఁగు
విష్ణుని ప్రార్థింప ♦ వేడ్కతో సంఘముల
శిక్షించి, భక్తుల ♦ రక్షసేయు
నభవు నెప్పుడు నాత్మ ♦ నారాధనము సేయ
నణిమాది సిద్ధుల ♦ నాతఁడొసఁగు
తే॥ గీ॥ చదువు నాయువు నైశ్వర్య ♦ సంతతులను
సతతమొసఁగెదు నీ దయా ♦ సాగరంబె
కానఁ దొలుతె నిన్ గొల్తు ♦ గావరావె!
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨

సీ॥ ముమ్మూర్తులను గన్న ♦ మోదమొల్కిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బె నేని
ముగురమ్మలను గన్న ♦ మోదమబ్బిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయె నేని;
దివ్యలోకంబుల ♦ దేజరిల్లిన యట్లు
అమ్మ! నీదర్శన ♦ మబ్బె నేని;
శిష్టత్వ మొనగూడి ♦ శ్రేయ మొదవినట్లు
అమ్మ! నీదర్శన ♦ మాయె నేని;
గీ॥ ముగురు మూర్తుల మఱియు నా ♦ మూవురమ్మ
లాదిగాఁగల దివ్యుల ♦ యాదరంబు
లందినటు నాకు నీదర్శ ♦ నంబు దేవి!
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౩

సీ॥ ఈల నేర్వని యళిం ♦ జేటి సేదిన యట్లు
కంఠమాధురి లేని ♦ గానరక్తి
అందని ఫలముల ♦ కెఱ్ఱులెత్తిన యట్లు
పుణ్యమే మెులుగని ♦ బురుషముక్తి
మాంచకిమ్మకు సంతు ♦ మహిం గల్గినట్లుండు
బుంస్త్వహీనుని పైన ♦ పొలతిరక్తి
ఉరుబలశూన్యుని ♦ యోధత్వ మట్లుండు
సిలపేదకును గల ♦ యీ పిపాసక్తి
తే॥ గీ॥ అక్లిష్ట సాహిత్య పాండిత్య ♦ మసలు లేని
కవుల గతిగూడ దయతోడ ♦ గనుము తల్లి
భక్తి ప్రార్థన్య మగుగాదె! ♦ శక్తి నియ్యవె
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౫

సీ॥ పద్య ప్రబంధమా? ♦ గద్య ప్రబంధమా?
నాటకంబా యిది? ♦ నవల యగునె?
కథలపుట్టయొ లేక ♦ గానధోరణియొనె?
వ్యాసమా కాకున్న ♦ యేసుకథయొ?
వార్తలందించెడు ♦ వారపత్రికయొన
చిత్తరువుల జూపు ♦ పొత్తమ యిది?
పౌరాణికంబొన ♦ భారతగాథయా?
దేశచరిత్రయా? ♦ హాస్యమొన?
గీ॥ యేటికీ శతకంబు మే ♦ మిపుడు చదువ
గలదె లాభంబు? ♦ మాకంచు కలతజెందు
నాగరకులకు చదువన ♦ నాగమొసగు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౬

సీ॥ పర్వతవర్ధని ♦ పదిలంబుగానందు
సేతుసమీపస్థ ♦ సీమలందు
నలివేలు మంగతా ♦ నెలమివసించును
వేంకటాచలదివ్య ♦ వీధులందు
కనకదుర్గాదేవి ♦ కాపురం బొనరించు
కృష్ణవేణీప్రాంత ♦ గిరులయందు
అన్నపూర్ణాంబిక ♦ యథవసించుచునుండు
జాహ్నవీ పరిసర ♦ స్థలములందు
గీ॥ తల్లి! నీసుస్వరూపంబు ♦ కానకీన
ప్రతిభ లేనట్టి రిక్తమౌ ♦ ప్రాంత మేది?
ఇందునందున యెందున ♦ నీవుగాదె
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ గడ్డిపోచను నల ♦ ఘనవజ్రమందున
దారువులోనను ♦ మేరువందు
పూలను, పిందల ♦ పొలుపగు ఫలముల
గాలియందగ్నిలో ♦ కడలిలోన
చలిచీమలోనను ♦ సామజంబందున
వినమండలంబున ♦ నిందునందు
వాలలోపలమరి ♦ పాషాణమందున
జనపదంబుల వెను ♦ వనములందు
గీ॥ మృగములందు, ఖగముల ♦ బన్నగములందు
మనుజులందున క్రిములలో ♦ ననవరతము
వెలయు, నీసుస్వరూపమే ♦ నెలమిదలతు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ అంబుధికన్య నీ ♦ కత్తగారగుగదా
మాకులోటేమింక? ♦ మాతజగతి
నష్టశిక్షణభార ♦ ధూర్వహుండగుహరి
మామ నీకగు గద్దె ♦ మాకుకొఱత?
వేదాధికారి నీ ♦ విభుడెయయ్యెనుగదా
యేమితక్కువమాకు ♦ నిలనుతల్లి!
విద్యాధికారాన ♦ వెలయుచుండితివీవె
లోపంబు మాకేమి ♦ లోకమాత?
గీ॥ యిహపరంబు లొసగుదు ♦ వీవుకాన
ముక్తి యందేతిరుగునీదు ♦ భక్తతతికి
నేనమేమున్న సైరించి ♦ దారిజూపు
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౭

సీ॥ జగతియందేటికి ♦ జన్మించితిమిమేము?
జన్మమేరీతిని ♦ సఫలతగన?
దారపుత్రాదుల ♦ తగులంబు విడుటెట్లు?
ధనధాన్యములకాంక్ష ♦ తప్పుటెట్లు?
దేహాభిమానంబు ♦ దెగగోయుటేరీతి
అడగుటెట్లో తల్లి! ♦ అహము మాకు?
ఐహిక వాంఛలు ♦ యణగించుటదెట్లో
యాముష్మికసుఖంబు ♦ లబ్బుటెట్లో?
గీ॥ ఈషణాత్రయ సుడిబడి ♦ దోషకుంప
మందుబడు మమ్ము రక్షింప ♦ ముందునిలచి
చేయినందించి నీలోన ♦ చేర్చుకొమ్ము
సద్గుణకదంబ! జగదంబ ♦ శారదాంబ! ౮

శారదాంబా శతకము.

సీ॥ ఒకడు నాటకమున ♦ కుప్పొంగిపోవును
చెవులూరు నొకనికి ♦ నవలయనగ
నొకడు పద్యంబుల ♦ నుల్లాసమును జెందు
గద్యమే యొకనికి ♦ హృద్యమగును
బుజ్జి కథల కొకండు ♦ పొంగిపోవుచునుండు
బొమ్మలాటల దృష్టి ♦ బొందు నొకడు
వీథివార్తలనగ ♦ వికసించు నొక్కండు
మతపురాణమునకు ♦ హితుడొకండు
గీ॥ ఒకడు తనజాతి విభవమే ♦ యొప్పుచుండ
నాదరించునికొక్కరు ♦ డన్యజాతి
యేటికీరుచు లీబుద్ధి? ♦ తెలమిజగతి
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ!

సీ॥ ధనకాంక్షచే నిన్ను ♦ దలచుచుండు నొకండు
ఖ్యాతికై భజియించు ♦ ఘనుడొకండు
ఉద్యోగమునకయి ♦ యుర్వి గోరు నొకండు
అధికార దర్పము ♦ నడుగు నొకడు
బిరుదునకాసించి ♦ ప్రేమించు నొక్కండు
సంతతికై పూజ ♦ సల్పు నొకడు
భుజబల శౌర్య వి ♦ భూతి కొక్కండును
పరలోక సౌఖ్యసం ♦ ప్రాప్తి కొకడు
గీ॥ నిన్ను ప్రార్థింతు రందరు ♦ నిజము జగతి
తల్లి! నాకట్టి కోరికల్ ♦ దగులనీక
నిర్మలంబగు నిష్కామ ♦ కర్మ నిమ్ము!
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౧

సీ॥ నీవు సంపూర్ణంపు ♦ నిర్మల ప్రేమచే
నరులు సంతృప్తులై ♦ వరలుచుంట
నీయంత్రణము యొక్క ♦ నేర్పు పెంపునఁగదా
జనములానంద సం ♦ శ్రియత నుంట
నీలీల వలనగా ♦ నిఖిల చరాచర
జంతుజాలంబులు ♦ జనన మగుట
నీకృపా రసమె గా ♦ నిఖిలజంతువులకు
జీవనాధారమై ♦ చెలఁగుచుంట
గీ॥ అమ్మ! నీదయ లేకున్న ♦ నణువు మొదలు
బ్రహ్మపర్యంత మేదైన ♦ బ్రతుక గలదె?
అట్టి నీదివ్యశక్తినే ♦ నాత్మఁ గొలుతు
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ ౧౨

సీ॥ జనని చేతులలోన ♦ గనులు దెర్వనినాడు
నీకొలువు సేయుట ♦ నేర్తు మెట్లు?
గోచి కట్టుటయును ♦ గోఱయుంగనినాడు
నిన్ను సేవింపగా ♦ నేర్తు మెట్లు?
యౌవనాంకురమున ♦ ద్రావి పోకులఁగోరు
నాడు నీ మదిలోన ♦ బాడు టెట్లు?
ఘోరసంసారాంధ ♦ కారాన బడునాడు
భవదీయ దర్శన ♦ భాగ్య మెట్లు?
గీ॥ ఇంద్రియంబుల పాటవ ♦ మెల్లయుడిగి
యూరుబొమ్మన కాడు నన్ ♦ గోరి కొనగ
నిన్ను మదినెంచి తృప్తినే ♦ నెట్లుగందు?
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౩

శారదాంబా శతకము.

సీ॥ ఉచిత దానంబుల ♦ నొసఁగఁ జేయుమనిగదా!
యొలమి కొందరికిచ్చి ♦ తెంతొ ధనము?
అజ్ఞానులకు జ్ఞాన ♦ మబ్బఁ జేయుట కేగా
విద్యనొసఁగితి వల్ల ♦ విమలురకును
దుష్టుల శిక్షించు ♦ నిష్టనుంటకుగదా
ఇలదండ మొసఁగితి ♦ వెలికలకు
సకల భూతంబుల ♦ సమదృష్టితోఁగను
మనిగదా ధర్మంబు ♦ లునిచితీవు:
గీ॥ నీవొసంగినయీవిని ♦ నీతిదప్పి
దుర్వ్యయంబులు చేయుచు ♦ దుష్టజనులు
యుక్తముగు కర్మలొనరింప ♦ నొప్పరైరె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౧౮

సీ॥ విప్రులు, [illegible] ♦ పెదపెద్ద యుద్యోగు
లంధకారంబున ♦ గుందుచుండ్రి
వణిజులు భూస్వాము ♦ లనయంబు స్వార్థులై
నిన్నర నిముసమే ♦ నెన్నుచుండ్రి
కవులు పండితులల్ప ♦ కల్పన లొనరించి
మరి మరి తముదామె ♦ మురియుచుండ్రి
బుద్ధులు వేదాంతు ♦ లొకటిమై [?]డవాద
ములు చేసి గర్వాన ♦ గులుకుచుండ్రి
గీ॥ రందరన్ని విధంబుల ♦ నాత్మవంచ
నంబు లొనరించుకొనుచుండి ♦ రంబ! ప్రకృతి
ధర్మమాయె తలంచెడు ♦ దారియేది?
సద్గుణకదంబ జగదంబ! శారదాంబ! ౧౯

సీ॥ సంతానమునకని ♦ చాలనోములు నోచి
కష్టాలు పడినట్టి ♦ కన్నతల్లి
నవమాసములు గర్భ ♦ భాండంబు నందతి
కరుణతో దాచిన ♦ కన్నతల్లి
మలమూత్రములు మోచ్యా ♦ మంచు నెంచకవాని
గడిగి పెంచినయట్టి ♦ కన్నతల్లి
చదువు. నాములు నేర్చ ♦ సత్కీర్తిగాంచిన
కడకు నానందించు ♦ కన్నతల్లి
గీ॥ అట్టి మముఁ గన్న తల్లినే ♦ మొట్టుతుదకు
భక్తి భయగౌరవోచిత ♦ భావమునను
సేవలను జేయవలయునో ♦ జెప్పుమమ్మ!
సద్గుణకదంబ జగదంబ! శారదాంబ! ౧౭

సీ॥ తలిదండ్రులను భక్తి ♦ తనయుండు పోషింప
డయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
పతియాజ్ఞలోనుండి ♦ సతి సేవ సేయదు
అయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
అతిథి పూజలొనర్ప ♦ డర్థవంతుడు ప్రీతి
అయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
ప్రజలను సమదృష్టి ♦ ప్రభువు పాలింపడు ?
అయ్యయో! యిదియేమి ♦ యాగడంబు?
గీ॥ కాలమహిమయేమో? పరవారి ♦ పాలనంబో? ?
కానబడదయ్యె యింకేమి ♦ కారణంబో?
సాధుజనరక్ష! దుర్జన ♦ సంఘశిక్ష!
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౮

సీ॥ బాల్య మానందాబ్ధి ♦ బడిపోవు నావల
కౌమార మాటల ♦ గడచుచుండు
యౌవనంబున మోహ ♦ మావహిల్లుచు నుండు
వార్ధక్యమున శక్తి ♦ వాసిపోవు
ఇన్ని దశల మార్పులందు ♦ మనుజులు కాన్పించు
లేమిడి తల పైకి ♦ రేపు చు
దేహ వార్ధక్యంబాత్మ ♦ దీప్తి నమ్మ్యాలించు
నీరసస్థితి దేని ♦ నోపకుండు
మోనయాసున్నస, నేదశ ♦ నెట్టి సమయ
మందు నిను మది దలచుచు ♦ నుండునట్టి
కలిని మము బ్రోవుము భక్తి సం ♦ కలితులగు
సద్గుణా దంబ! జగదంబ! శారదాంబ!

ఆలుబిడ్డలు భ్రాంతి ♦ లాప్తులు పరిజను
లంత్యకాలంబున ♦ కక్కరారు
ధనధాన్యరాసులు ♦ ధైర్యప్రతాపముల్
మరణింపకుండగా ♦ మాన్పలేవు
బిరుదు లుద్యోగాలు ♦ భేషజాలంకారాలు
నవసాన దశకేవి ♦ యడ్డగావు
ఇండ్లు మిద్దెలు మేడ ♦ లీనాము లానంద
వనము లంత్యానకు ♦ బనికిరావు
గీ॥ ఏటికీ తుచ్ఛ భ్రాంతులు ♦ యెప్పుడైన
నీపదధ్యానమేగదా ♦ నిత్యపదవి;
యైహికాముష్మికంబుల ♦ కాస్పదంబు
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౧౯

సీ॥ వంశాభివృద్ధికై ♦ వనితను బెండ్లాడి
కాంక్షించి మించిన ♦ కన్నతండ్రి
గోత్రాభివృద్ధికై ♦ కొడుకుం గని చాల
కరుణతో బెంచిన ♦ కన్నతండ్రి
కులగౌరవాధిక్య ♦ ములఁ దెక్కఁ జేయుచు
కష్టాలకోర్చిన ♦ కన్నతండ్రి
నిస్సారసంసారి ♦ సిరిధనం బడియు
గడువేడి గోరుచు ♦ కన్నతండ్రి
గీ॥ అట్టి మమ్ముఁగన్న తండ్రికే ♦ పుట్టుతొడకు
భక్తి, భయము, గౌరవోచిత ♦ భావమునను
సేవలను జేయనలయునో ♦ చెప్పుమమ్మ!
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౦

సీ॥ రాజరోగంబున ♦ రాపడి చనువారు
భూతరోగంబున ♦ బొగులువారు
నేత్రరోగంబున ♦ నిరసించెడువారు
వర్ణబాధ వలనను ♦ వనరువారు
సంఖ్యసంకటంబుల ♦ స్రుక్కుచుండెడువారు
సంగతి కల్యాన ♦ కుంగువారు
దోషాల నాసరించి ♦ మురిపిల్లువారును
ఘనమనోవ్యాధిచే ♦ గ్రాగువారు
గీ॥ నగుచు కృశియించి కృశియించి ♦ బొగులుచుండ్రి
కాని భవదీయ రమణీయ ♦ మానసమయు
చరిత సంస్మరణంబును ♦ సలుపవరు
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౧

సీ॥ తల్లిదండ్రులనెందు ♦ దద్దయు భక్తితో
సేవించుచుండుట ♦ పావనంబు
గురుజనంబులగన్న ♦ గరములు జోడించి
వినయమ్ముఁ జూపుట ♦ ఘనతరంబు
జీవకోటిని కృపా ♦ భావంబు తోడను
వీక్షించు చుండుట ♦ మోక్షదంబు
మాతృదేశోద్ధార ♦ మహిత కృత్యంబుల
వర్తించుచుండుట ♦ కీర్తిదంబు

గీ॥ మాతపితలను గురువుల ♦ మాతృదేశ
సేవకాళిని సతతంబు ♦ బ్రోవగల్గు
నతని నడవడి గదనీకు ♦ హితకరంబు
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౨

సీ॥ వేషభాషలలోన ♦ వెలలేని ఘనయుక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
వేదమయాచార ♦ విధులలో ఘనశక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
గురువృద్ధ భక్తియం ♦ దురుతరంబగు రక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు
ఆర్యుల సాంప్రదా ♦ యాదులందున ముక్తి
కలదు వానిని మార్ప ♦ వలదు వలదు

గీ॥ అనుచు మాభారతీయుల ♦ కహరహంబు
బోధలొనరించి వృద్ధికి ♦ బోవునట్లు
దయను వీక్షించి రక్షించు ♦ తల్లిమమ్ము

సీ॥ నీసేవచేతనే ♦ నిఖిల మానవలోక
మత్యంత తేజంబు ♦ నరసియుంట
నీపదధ్యానంపు ♦ నియమము వలననే
యఖిల జనంబొప్పె ♦ నరసికొనుట
నీధజనాభ్యాస ♦ నియతిచేతనెగదా
ప్రజల కానందంబు ♦ ప్రాప్తిగనుట
నీదు సందర్శనా ♦ మోదముతోటనె గదా
జనులు సౌఖ్యంబుల ♦ మనుచునుంట
గీ॥ అరయ నీభక్తిపరులయి ♦ వరలుచుంట
నిత్య సంతృప్తిచే నరుల్ ♦ నెగడుచుండి
రట్టినీరక్షకిడుదునే ♦ నంజలులను
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౨౮

సీ॥ పూర్ణ యౌవనభాగ్య ♦ భోగుడైనను నేమి;
సరస వాక్చాతురి ♦ నరయకున్న
రూప రేఖ విలాస ♦ రూఢుడైననునేమి,
నీతి విద్యలగతు ♦ లెరుగకున్న
ధనధాన్య విభవ ని ♦ ధానుడైననునేమి,
దాతృత్వ మిసుమంత ♦ దవులకున్న
రాజరాజై భువి ♦ రాజిల్లగా నేమి.
పౌరుషౌదార్యముల్ ♦ బడయకున్న
గీ॥ బలము రూపము నైశ్వర్య ♦ ప్రాభవంబు
లుండి ఫలమేమి, భవదీయ ♦ దండిభక్తి
లేకయుండిన జనులకు ♦ లేదుముక్తి

శారదాంబా శతకము.

పీతచీనాంబర ♦ శ్రేణి కోకట్టుండున
వజ్రవైఢూర్యాలు ♦ వలసి యుండకుండు
పంచ భక్ష్యాన్నాది ♦ పలురుచుల కోరకుండు
శృంగార వేషంపు ♦ హంగుకోరకుండు
గ్రామకక్షుల నెప్డు ♦ గ్రోలుచూరకుండు
చెడు పనులొనరింప ♦ చెలగి యుండకుండు
ఉన్నత సౌధంబు ♦ లన్ని కోరిమ నోకింప
యధికడంబంబుల ♦ యానలోకకుండు

గీ॥ అందరన్ని విధంబులో ♦ సట్టుగతుల
ధనము వ్యయపెట్టుచుండిరి ♦ జననీ! జగతి
నిను తృణమేని యర్పింప ♦ నేర్పరైర
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!

నిను మొక్కంగ లేని ♦ నీచకరంబులు
గరము లెట్లవి దేహ ♦ భారముగాని
నీపద ధ్యానంబు ♦ నెరుగ కుండెడువారు
నరు లెట్లు? పాపంపు ♦ కరుడుగాని
నీదు సందర్శన ♦ మోదమందని కనల్
కనులు గావవి దోష ♦ గనులు గాని
నిను నాత్మదలపంగా ♦ నేర్వకుండెడి బుద్ధి
బుద్ధి గాదది రోంపి ♦ బుద్ధిగాని,

గీ॥ నీదయా సాగరంబున ♦ నెపుడు గుర్వింకు
లీదెడువారలె మనుజులిం ♦ కితరులెల్ల
దనుజులగుదురు గాదె? యో ♦ తల్లి! జగతి
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!

విశ్వ సృష్టికి నేనె ♦ వేరువిత్తునటంచు
 తెగనిల్గుచుండెడి ♦ తెగయొకండు
నానాగ్రాసుల సృష్టి ♦ దాతను నేనని
 తెగనిల్గుచుండెడు ♦ తెగయొకండు
సృ[illegible] ♦ ♦ క[illegible]నే నే[illegible]
 తెగనిల్గుచుండెడు తెగయొకండు
[illegible]న్యమానవ గురు ♦ స్థానమే నేనని
 తెగనిల్గుచుండెడు ♦ తెగయొకండు
గీ॥ ప్రజల పాలింప భరియింప ♦ ప్రభుడ నేన
 టంచు తెగనిల్గుచుండెడు ♦ నాతడొకడు
 నగుచు, పొగరున సిగ్గును ♦ బాగ డ[illegible]
 పద్మనాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౮

వేదార్థ్యయుతమిల ♦ లేదాయె ననువారె
 ఆంగ్లంబు జనువగా ♦ నంగలార్తురి
ఏకపత్నీత్వంబు ♦ నెలమిగోరెడు వారె
 పరసతీరతులయి ♦ తిరుగుచుండ్రు
నైకమత్యము మన ♦ కవసరంబనువారె
 చిల్లరజగడాల ♦ దుర్లిల్లుచుండ్రి
ధర్మశాస్త్రంబుల ♦ మర్మజ్ఞులే మెప్డు
 కర్మ బాహ్యాత్ములై ♦ గాలుచుండ్రి
గీ॥ లోన నొక్కటి వెలుపల ♦ బూనుటొకటి
 చెప్పుటొక్కటి నిజముగా ♦ చేయుటొకటి
 యగుచు చరియించుచుండిరి ♦ యువనిజనులు
 పద్మనాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౯

సీ॥ సంఘసంస్కరణమే ♦ సకలార్థదంబని
　　యూసచేశ్రీమపము ♦ నాతిడాక ము
విద్యాభివృద్ధియే ♦ వెసనిచ్చు మోక్షమం
　　చాలోచనలు సేయు ♦ నార్యు డొక డు
రాజకీయంబాత్మ ♦ తేజమీయుట నిజం
　　బంచు భాషించెడు ♦ నాతిడొక డు
మతివృద్ధి మానవ ♦ హితకరంబని యెంచి
　　యత్యంతకృషిసల్పు ♦ నాతిడొక డు
గీ॥ నగుచు కాలంబు పోబుత్తు ♦ రిమ్మ! నరులు
　　నిత్యమగునట్టిపదవియే ♦ సెవటంచు
　　ముక్తిగనుమార్గ మెరుగరు ♦ మూఢమతులు
　　సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౦

సీ॥ వేదపాఠార్హులు ♦ విప్రులేయగు టేమి?
　　యితరులా విద్యల ♦ కేల్ల తగరు
మగవారు చదువగా ♦ దగువారలగు టేమి?
　　వనితలందుల కేల ♦ పనికిరారు
మరల పెండ్లేటికి ♦ పురుషులకొప్పెను?
　　స్త్రీలకా శాస్త్రంబు ♦ చెల్లదేల?
అగ్రజాతుల కేల ♦ యధిక మర్యాదలు
　　నిమ్నజాతులకట్టి ♦ నియతి లేదు!
గీ॥ పాపలే యగ్రపీఠంబు ♦ బడయు టేమి!
　　పంచమాదుల నీచాన ♦ నుంచు టేమి;
　　ఇట్టి భేదంబు లెప్పుడు ♦ గొట్టుపడును?
　　సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౨౧

సీ॥ నిమ్నజాతులపైన ♦ నెనరేమిలేనట్టి
బ్రాహ్మణులత్యంత ♦ పాపులుగద
ప్రజలసౌఖ్యంబాత్మ ♦ బరికింపగా లేని
భూపులమోఘులౌ ♦ పాపులుగద
శిష్యకోటికి నీతి ♦ జెప్పకుండెడు యొజ్జ
లమితమౌ పాపాత్ము ♦ లగుదురుగద
విమల భక్తుల గృప ♦ వీక్షింపంగాలేని
దేవరలెల్లను ♦ దేబెలె గద
గీ॥ కన్నబిడ్డల దయతోడ ♦ గాంచనట్టి
మాతలీకలి యద్భుత ♦ భూతము లెగ
యిట్టి దుష్టులు సద్గతు ♦ లెట్లుగందురు
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౩౨

సీ॥ ఎలుకల భక్షింప ♦ నెంచుచుండెడు పిల్లి
శునకమ్ము గాంచియు ♦ వనట జెందు
గప్పల నెప్పుడు ♦ చప్పరించెడు త్రాచు
నెమ్మి పేర్వినగనే ♦ సొమ్మసిలును
చెదపుర్వులను బట్టి ♦ వికలించు కుక్కుటం
బటు డేగ నాగింగని ♦ కటకటంబడు
కమలమ్ము జెండాడ ♦ గాంగోరు నేనుగు
మృగరాజు పేర్విని ♦ దిగులుజెందు
గీ॥ ఒకటికొక్కటి నాహార ♦ మొనరజేసి
వైరములు బెంచి బ్రతుకులు ♦ భారములుగ
జేసి తిదియేటి చెలువమో? ♦ చెప్పుతల్లి!
సద్గుణ కదంబ! జగదంబ! ♦ శారదాంబ! 33

సీ॥ సుస్నాతుఁడయినంత ♦ శ్రోత్రియుండగు టెట్లు
బూదిఁబూసిన మాత్ర ♦ పుణ్యుఁడెట్లు
సంధ్యవార్చినయంత ♦ సత్కర్మరతుఁడెట్లు
జపహోమపరతచే ♦ తపసియెట్లు?
ధనవంతుఁడగుటచే ♦ దాతకాఁబడు టెట్లు?
బలియుఁడై శూరుఁడై ♦ ప్రబలు టెట్లు
కల్పనా శక్తిచే ♦ కవియగు టెట్టులు?
వేదపఠన మాత్ర ♦ విప్రుఁడెట్లు?
గీ॥ ఎట్లు పైవేషభాషల ♦ నెంచుమాత్ర
లోనివైకల్య భావమా ♦ లోక్యమగును!
మేడిపండట్టివారలఁ ♦ గూడనగునె?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౩౪

సీ॥ అమ్మా! యనుచు బిచ్చ ♦ గాడన్నమాత్రచే
తనబిడ్డడే యని ♦ తలచునామె
అయ్యా! యనుచు యాచ ♦ కాళియర్థింగ నే
తన కొమరుఁడేయని ♦ తలచునతఁడు
అప్పా! యనుచు బిక్షువటు ♦ వేడ నిజముగా
తన తమ్ముఁడేనని ♦ తలచునాఁడె
అన్నా! యనుచు దీను ♦ డాఁడుమాత్రనె శ్రీలఁ
తనతమ్ముఁడేనని ♦ తలచు జనుఁడు
గీ॥ ధన్యతములని యెంచగా ♦ దగునుగాని
బిచ్చగాండ్రిదిగాగల ♦ బీదజనుల
కరుణతోఁ గాంచజాలని ♦ నరులు నరులె?
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౩౫

సీ॥ ధనివంతుడతికూ్రర ♦ మొనరించియుండిన
దండనీయుడు గాడె ♦ ధరణియందు?
గుర్వడవినీతుడై ♦ చరియించుచుండిన
మన్నింపబడనోకో ♦ మాన్యులందు
దేశాధిపతులు దు ♦ రాశచే బీడింప
భక్తి గన్పడునోకో ♦ ప్రజలయందు
పండితు లత్యంత ♦ పాపవర్తనులైన
శ్లాఘింపబడుదురె ♦ సభలయందు
గీ॥ జన్నిగట్టులు కర్మంబు ♦ లన్ని విడచి
జగతి మన్నింపబడుదురే ♦ జనులచేత
నిట్టివారికి సద్గతు ♦ లెట్టులబ్బు
సద్గుణకదంబ! జగదంబ! ♦ శారదాంబ! 31

సీ॥ విధవా వివాహముల్ ♦ వేదబాహ్యములంచు
దెల్పుచుందురు గదా ♦ యల్పమతులు
ప్రౌఢా వివాహముల్ ♦ పనికిరావంచును
ఘోషించు చుందురిగా ♦ కుమత జనులు
పంచమాదుల గార ♦ వించ రాదంచును
చర్చించు చుందురిగా ♦ ఛాందసు లిల
వెలదులు విద్యచే ♦ నెలయరాదంచును
చాటించు చుందురిగా ♦ స్వార్థపరులు
గీ॥ మనుజు లెట్టెట్టులబ్బిన ♦ మాత్రనేమి?
జాతి యుద్ధారకంబెగు ♦ సమయమునకు
నేదు సంకల్ప మెవ్వరు ♦ నిల్పగలరు?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! 32

సీ॥ శ్రౌతాది కర్మల ♦ లో తెరుంగని బాప
డాచార్య పదవికి ♦ వచ్చు టెట్లు?
దేవాది దేవుని ♦ దీప్తినే మెరుగని
యాతడర్చకుడయి ♦ యలరు నెట్లు?
ప్రకృతి శాస్త్రజ్ఞాన ♦ భావమే లేనట్టి
యాతడు వైద్యుడు ♦ యయిన నెట్లు
ధర్మనిరూపణా ♦ దక్షత లేనట్టి
యాతడు తీర్పరి ♦ యైన నెట్లు?
గీ॥ స్వీయ ధర్మంబు లెరుగక ♦ చెడెడువారు
తోడివారిఁగూడఁబడఁగ ♦ ద్రోతురమ్మ
పాపకూపంబునందు వారు ♦ లోపు టెట్లు
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ దేవళంబులు గట్టి ♦ దేవుని నెలకొల్పి
కీర్తి గాంచితినని కేరునొకడు
పూజాది కైంకర్య ♦ భోగంబులకు భూము
లిచ్చితి నేనని ♦ హెచ్చు నొకడు
సేవ లుత్సవములు ♦ సేయింతు నేనని
దీర్ఘాలు దీసెడు దేబె యొకడు
స్వామి సొమ్మంతయు ♦ సొంతంబుగాఁదిని
యుర్వింతు నేనను ♦ నధముఁడొకడు
గీ॥ వెలసి కీర్తి పరిపూర్ణ ♦ వేత్తలైన
భక్తులెవ్వరో? వారికి ♦ పాత్రులెవరో?
ఘనులొ? హీనులొ? యెరుగుట కష్టమాయె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ వేదార్థములు చెప్ప • విప్రుడు లేడాయె
బైబులు బోధించు బ్రాహ్మణుండె
పంచ శిఖలుగల్గు • బ్రహ్మచారియె లేడు
క్రాఫింగు ఫేదాల • కధికు డతడె
నిరతాగ్ని హోత్రులౌ • నేలవేల్పులు లేరు
బీడి సిగరెట్లన • బీల్చువారె
క్రొత్తు శేషముంగోరు • కర్మఠుల్ లేరైరి
రొట్టె ఉప్మాలడ్లు • గొట్టువారె
గీ॥ సాధుశీలంబు ధర్మంబు • బాముకొల్ప
దగిన యుగ్రజు లీక్రీతి • దారితప్పి
చెడుచు చెఱిపిరి ధర్మాల • శ్రేష్ఠములను
సద్గుణాకనంబ! జగదంబ! శారదాంబ! ౪౦

సీ॥ విమలమౌకళచేత • వెలయగాదగు శిల్ప
మూఢమతాంబుధి • మునుగవలసె?
స్వేచ్ఛానువర్తియై • జీవింపదగు కవి
ధనవంతులను గొల్చి • మనగవలసె?
భగవంతుఁ గొనియాడ • వలసినపాటకుం
డాటలమేళాల • సముగవలసె?
సమదృష్టిప్రజలను • సాకఁగాదగు రాజు
కూరులౌ మంత్రులఁ • జేరవలసె?
గీ॥ యుక్తదానంబు నొనరించి • ముక్తినిఁగన
దగినధనికుడు లుబ్ధుడై • నెగడవలసె?
కలినిచిత్రము? వేరేమి • కారణంబొ?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౪౧

సీ॥ క్రైస్తవుల్ హిందువు • గౌరవంబును ద్రుంతు
హైందవుల్ క్రైస్తవు • నపహసింతురు
శిక్కులు తురకల • చెఱువారలనుచుందురు
తురకలు శిక్కుల • దూరుచుందురు
ఆర్యులు బ్రాహ్మల • నాదరింపరు మరి
బ్రాహ్మలార్యాళిని • బరిహసింతురు
బౌద్ధులు శాక్తేయు • పద్ధతినొప్పరు
శాక్తేయులా బౌద్ధు • సంహరింతురు
గీ॥ మతము దైవము వేదము • మాటమీద
నీతియనుమాత్రమును లేక • జాతియుద్ధ
ములను మునిగిరి మానవుల్ • కలినితల్లి
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౮౨

సీ॥ ద్వైతి యద్వైతుల • దరిఁజేరనీయడు
అద్వైతి ద్వైతుల • నణపఁగోరు
వైష్ణవుల్ శైవుల • వదరు నాడుచు నుందురు
శైవుడు వైష్ణవు • జెంగనాడు
సంసారి మెచ్చడు • సన్న్యాసి త్యాగంబు
సన్న్యాసి సంసారి • మాన్యుడనఁడు
కర్మఠుల్ యోగులు • గారు లటంచుచుందురు
యోగులా కర్మిష్ఠు • నొప్పుకొనరు
గీ॥ మతములను పేరజగతిలో • మానవాళి
నొకరి నొకరాక్షేపించు • చొప్పిరమ్మ!
ఐకమత్యంబికెట్లుమా • కబ్బునమ్మ!
సద్గుణకదంబ జగదంబ శారదాంబ! ౮౩

సీ॥ గ్రామసంఘోద్యమ ♦ కర్తనై తినిగదా
ఘనుడ నేనంచును ♦ గ్రోలునొకడు.
గ్రంథాలయోద్యమ ♦ బాంధవుండనుగదా
వెలితినాకేమని ♦ కులుకునొకడు
గ్రంథముల్ రచియించి ♦ గణుతికెక్కితిఁగదా
తక్కువేమనిచాల ♦ నిక్కునొకడు
పత్రికాధిపుడనై ♦ ప్రతిభ నందితిఁ గదా
కలదె లోపంబని ♦ దలచునొకడు
గీ॥ దేశహితమునుగోరుచు ♦ దేజరిలితి
నేను నేనని యతిశయ ♦ మానిసుఁయి.
పాపులగువారికేగతి ♦ జూపెదమ్మ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭౩

సీ॥ గ్రావస్త్రముల్ గాయత్రి ♦ బాయ గోరుచు నుండ్రి
దక్కువారలు బాని ♦ దాల్ప నేల?
ధనికు లర్థముదాచ ♦ దంటాలు పడుచుండ
తక్కువారలుదానిఁ ♦ దడవనేల?
సంతానవతి చాల ♦ చింతలు బడుచుండ
సంతతి కితరులు ♦ సనగ నేల?
ఉద్యోగులెల్లరు ♦ నురులలోనుంటి మం
చన నన్నులందుకై ♦ పెనఁగ నేల?
గీ॥ ఒకరు డొక్కటి నిరసింప ♦ సుకమటంచు
నితరు దద్దాని గోరుటి ♦ దేమి వింత?
నీదు లీలలె యీరీతి ♦ నెగడెనేమొ?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ ౭౪

సీ॥ తల్లిని పూజింప ♦ నొల్లకుండెడువాడు
సవతి తల్లికి పూజ ♦ సల్పు నెట్లు?
తండ్రిని పోషింప ♦ దప్పటంచనువాడు
పినతండ్రి నేరీతి ♦ పెద్ద జేయు
భగవదుత్తరువుల ♦ మిగులుచుండెడువాడు
గురునాజ్ఞ లెట్టుల ♦ గొప్ప జేయు?
తోడబుట్టుల నెప్డు ♦ దూషించు దుర్మార్గు
డితరుల నేరీతి ♦ హెచ్చు చేయు?
గీ॥ వేదముల నింద జేసెడు ♦ వెఱ్ఱిజనము
లువ పురాణంబు లెట్టుల ♦ నొప్పుకొందు
రిట్టి నాస్తికవాదుల ♦ కేవి గతులు?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౮౬

సీ॥ రూపవంతున కొగు ♦ రూపిణి లభియించు
జక్కని చుక్కకు ♦ జిక్కుగోతి
ఐశ్వర్యవంతున ♦ కమరదు సంతతి
బిచ్చగానికి సంతు ♦ పెంపుగాంచు
ధనవంతునకు తిండి ♦ దిన బుద్ధి పుట్టదు
నిరుపేద తిండికై ♦ నెమకుచుండు
భార్యకు భర్తపై ♦ భక్తియు లేక పోవును
ఉపపతి విటునిపై ♦ నంటు ప్రేమ
గీ॥ ఏటికీ తారుమారులు! ♦ వెరుగుపుమ్మ
జీవులోనరించు నేరమా? ♦ దేవ దేవి!
తావకీన ప్రభావమా? తల్లి చెపుమ!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౮౭

సీ॥ వెలయాలి నాసించు ♦ వెంగలి యొకడును
కులసతి విడనాడు ♦ కొంటె యొకడు
పితృధనంబు గాసు ♦ పరచు నొక్కండును
వస్త్రంబును భూమి ♦ దాచు నొకడు
ఇతరుల రాజభవృద్ధి ♦ సేవగించు నొకండు
తనకులవిభవమే ♦ దలచు నొకడు
కర్మాదికర్మలఁ జేయుఁ ♦ గోరుచొక్కండును
మేలు నెవ్వదు జేయఁ ♦ జాలకొకడు
॥ ఒకడు చేసిన సత్కార్య ♦ మొప్పడొకడు
తాను నర్చిన శాస్త్రమే ♦ ధర్మమంచు
వలము నొక్కరు డిదియేమి ♦ పోలు తల్లి?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౬౮

సీ॥ గంజనీళ్లను దృష్టి ♦ గనుచుండు నొక్కండు
కలుదారివి యుష్ణాంగ ♦ గల్గు నొకడు
కాఫి ఉప్మాలడ్లు ♦ గాంక్షించు నొక్కండు
బ్రాంది సారా నీళ్ళ ♦ ద్రిమ్మరు నొకడు
ఎంగిలి మెట్టుకే ♦ పొంగిపోవు నొకండు
సిగరెట్లు వాంఛించి ♦ చెలగు నొకడు
అర్థాంగి పొందుకే ♦ హర్షించు నొక్కండు
పరనారి రతమున ♦ కులుకు నొకడు
తే॥ గీ॥ ఏటికీవిట్టి లీస్థితు ♦ లేర్పరించి
కోర్కెలను గూడ స్థితులలో ♦ గుదురు పరచి
చిత్రనాటక మాడింప ♦ జేసెదమ్మ!
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౬౯

సీ॥ పట్టుదప్పంబింటు ♦ నెప్పనేరనివాఁడు
దాతృత్వమొప్పగా ♦ దానెయుంగ!
విడగినవెళ్లికే ♦ స్వస్వీయులగాత
నుపకార మేటికి ♦ సౌఖ్యమేము
నారుండై భవముల ♦ నోర్వనేరనిగాని
క్రైకమత్యము నెట్టు ♦ లాదరింతు
లౌకికిం గబళించు ♦ కడకొంగనివాఁడు
సర్వసమత్వ మే ♦ సాధనెనుగు
గీ॥ తల్లిదండ్రుల పోషింప ♦ నోల్లకుండ
తనయు డెరుగునె? ధర్మ ప ♦ ద్ధతుల నవని
నెట్లుతిరియింతు నీ దోష ♦ మెరుగమమ్మ?
సద్గుణాకదంబ! జగదంబ! ♦ శారదాంబ! ౫౬

సీ॥ కొండెవాండ్రనుగూడి ♦ క్రూరవర్తనుఁడయి
తండ్రితో పోరాడు ♦ తనయుఁడొకఁడు
ఆలి దుర్బోధన ♦ లాలించి నింద్యుఁడై
మాతనుదూషించు ♦ నాతడొకఁడు
చదువుసాములునేర్చి ♦ సాహితీపరుఁడయి
గురువుతోఁ గ్రుద్దాడు ♦ కూళయొకఁడు
ఐశ్వర్యధుర్యమ ♦ దాంధకారంబున
పరమేశు నిరసించు ♦ పాపియొకఁడు
గీ॥ నగుచు పొగరున చరియింత్రు ♦ జగతియందు
పాప మాదుష్టచిత్తులు ♦ పావనులయి
యిహాపరంబుల నిర్దోషు ♦ లెట్టులగుట
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౫౭

సీ॥ జీతాలు చాలక ♦ మేతలకాసించు
నుద్యోగి కేగతి ♦ యున్నదమ్మ?
భార్యను విడి పెఱ ♦ పడతికై తిరుగాడు
తుచ్ఛున కేగతి ♦ నిచ్చెదమ్మ?
అసలు వడ్డీగాక ♦ యాస్తి మ్రింగఁగఁగోరు
ఋణదాత నేదారి ♦ బనుపుదమ్మ?
ఉన్నంతలోఁ దృప్తి ♦ నొందక యాశచే
చెడు వారి కేగతి ♦ చెప్పుదమ్మ?
తే॥ స్వీయ దేశీయ వస్తువుల ♦ శ్రేష్ఠమెల్ల
గాంచఁ జాలక వెలివాఁ ♦ కట్టుబొట్లు
గోరు పాశ్చాత్యభాగ్యులేగతి ♦ జెరగలరు?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౩

సీ॥ అందరారోగ్యంబు ♦ నందుచుండిన నన్ను
మరి మరి సూచించు ♦ మనుజుఁడెవఁడు?
అందరు ధనవంతు ♦ లయ్యెదు చోనింక
సన్మానియించెడు ♦ నరుడెవఁడు?
అందరు విద్యలం ♦ దారితేరిన యేని
శిష్యుఁ డయిన నన్ను ♦ నొక్కఁడైన
అంద రుత్సుకులై ♦ యతిని యిల్లెదనేని
నా బెదరింపుల ♦ నాగు నెవఁడు?
తే॥ అని తలంచుచు ♦ స్వార్థులే యువనిఁ బరుల
యాయు, రైశ్వర్య, ♦ విద్యాద్యుపాయనముల
గోరి కల్లడ నిరసింతురి ♦ కూరిమతిని
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౪

సీ॥ కావుకావని కాకి ♦ కారు లరచుమాత్రి
కోవెల కూయని ♦ కూయకున్నె!
కుక్కలు వెనువెంట ♦ ఘోషించు మాత్రినే
నడువీధి నేనుఁగు ♦ నడువకున్నె!
కీచు కీచని పుర్వు ♦ గీఁపెట్టు మాత్రినే
తేటి ఝుంకారముల్ ♦ మూటువమునె
కోతులు చెట్లపైఁ ♦ గూర్చుండి పాంథుల
వెక్కిరించినమాత్రి ♦ వెలితి యగునె!
గీ॥ తల్లి! నీరూప దర్శన ♦ తత్పరతను
మందబుద్ధులు కొందరు ♦ బొందకున్న
లోపమా! నీకు! భక్తులే? లోకులంత
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭

సీ॥ దేవాలయాలను ♦ దీయింపు మూరికిఁ
దెలియవా యిరుకని ♦ ధీరులార
గుళ్లలో శిలలెట్లు ♦ కుడుచు నన్నం" బిఁక
మాన్యముల్ దీయుఁడో ♦ మాన్యులార
ఉత్సవాల్ సేయుట ♦ కొప్పనే దేవుండు
చాలు! దుర్వ్యయ మిఁక! సరసులార;
పూజ లర్చనలేల ♦ పోద్రోలుడవి యెల్ల
మూఢపద్ధతులండి ♦ బూజ్యులార!
తే॥ గీ॥ అనుచు సంకరు లాకకొందర ♦ రరచుచుండ్రి
జాతి మత ధర్మములు దుల్లింపు ♦ పాతకులగు
వారి పొంకం బణఁచెద్దు ♦ జేరనీకు
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౮

సీ॥ స్నాన సంధ్యాదులు ♦ సల్పుచుండెడి విప్రు
డపకృతు లొనరించి ♦ యలరుచుండె
వేలకు వేలుగా ♦ వేతనంబులు దిను
నుద్యోగి లంచాల ♦ నొప్పుచుండె!
స్త్రీశుల్కమట్టి ♦ గోమరు పాపియమువాఁడు
వరశుల్క లాభాన ♦ మురియుచుండె
నడి నాడి యరుచును ♦ తడి వస్త్రములు గట్టి
తరుణి జారిణియయి ♦ తనరుచుండె
తే॥ నెల్లు ప్రైవేషభాషల ♦ నెంచునంత
లోని వైకల్యభావ మా ♦ లోక్యమగును
మడిపండ్లట్టి వారల ♦ గూడనగునె?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౫

సీ॥ పల్లెల పరిముఖులు ♦ పట్టణాల్ చేరఁగా
గ్రామ మర్యాద లే ♦ కరణి నిలచు
సంసారులౌ జనుల్ ♦ సానివాడల చేరి
దాంపత్య ధర్మమే ♦ దారి నిలుచు
మోసగాండ్రు లుద్యోగ ♦ మాసించి యున్నెష
చదువఁగా పెద్ద మే ♦ చాయ నిలుచు
యంత్రాలు మనుజుల ♦ యక్కఱల్ దీర్పఁగా
దేశీయ వృత్తు లే ♦ దిక్కు నిలుచు
తే॥ రాజు లన్యమతస్థులై ♦ తేజరిలఁగ
స్వీయ దేశీయ మతమెట్లు ♦ చెందు వృద్ధి
ప్రజలాపన్నుల గారవ ♦ మింక నిలుచు?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౫౭

సీ॥ ముక్కుద్ద మొకనికి ♦ ముచ్చటగాఁదోచు
మూంజేలి వాచిక్కై ♦ మురియు నొకఁడు
బయిసికిల్ పైఁగల ♦ భ్రాంతిచే నొక్కండు
మోటారు నెక్కెడు ♦ మోజు నొకఁడు
క్రాపింగు పైఁగల ♦ కాంక్షచే నొక్కండు
పాపట జుట్టన్న ♦ భ్రమయు నొకఁడు
హ్యాటును బూటును వేయు ♦ గోటునొక్కండు
కోటు నెక్కఁగఁ జే ♦ గులుకు నొకఁడు

తే॥ ఇట్టి పాశ్చాత్య పద్ధతు ♦ లిప్పుడు బూని
భరతమాత సుపుత్రులు ♦ ప్రేష్ఠులైరి
ఏవిధంగతి జాతిధర్మంబు ♦ లెట్లు నిలుచు?
సద్గుణ కదంబ! జగదంబ! శారదాంబ! ౭౯

సీ॥ కుముద యాంబలి దాగివి ♦ తెగఁ గష్టపడు పేద
పెద్ద సంసారముఁ ♦ దిద్దుకొనుచు
మృష్టాన్నము సుదిని ♦ తుష్టినొందక ధని
యాశచే గృశియించు ♦ నంతిపురిని
వాణి గృహీతయా ♦ పడతియే పతిమసి
పేద కుటుంబముఁ ♦ బెంపు సేయుఁ
గులకాంతలను వీడి ♦ వెలకాంతలకు జిక్కు
ధనికుండు మందముగ ♦ వసటఁ జెందు

గీ॥ పేదకును గల సంతృప్తి ♦ లేదు ధనికి
గలుగు వారి మహాశల ♦ గలుగుచుండి
నిది మహామంబె యారీతి ♦ నెగడుచుండె
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౮౦

సీ॥ పవిత్రసంకేతాన్న ◆ సారసంబుల గోత్రము
నాకండంబులఁ జెట్టు ◆ లాగగలము?
స్వాధ్యాయ మాకసుధ ◆ ...గోత్రముగాను
క్షీరోదకము నిన్ను ◆ గోరుకొన్న!
తరువుల ఫలంబులు ◆ నారివిరిసిన మొక్క
వాడేల? పిందల ◆ వాంఛ జేయు
...సల్లాపనా ◆ సారజ్ఞ జేటికి
మొరటు కర్కల జేయు ◆ మాఱి మోసమా?
॥ నాస్తికత్వంబు నిహాపర ◆ మాదిగన్న
సకలపర మార్గములు విన్న ◆ సజ్జనుండు
పదధ్యానమున వీడ ◆ నేర్చునెట్లు?
సద్గుణకదంబ! జగదంబ! ◆ శారదాంబ!

అలిగి ధనమెల్ల ◆ నాలించి పొందుగుతో
గరిష్ఠముల్ నలుపుట ◆ ఘనత యగునె?
న్యాయవాదియొనర్చు ◆ హేయమగును విని
తీర్పు చెప్పట ◆ తెల్వియగునె?
తాగుబోతులు చెప్పు ◆ మార్పుమాటల నమ్మి
తప్పులొనర్చుట ◆ గొప్పయగునె?
మోసగాండ్రొనరించు ◆ వేసబాసల నమ్మి
యాత్మకు లోనగు ◆ టర్హమగునె?
॥ పయిపైని రంగుల ◆ భ్రాంతిచేత
సత్యమగు వస్తువును వీడ ◆ నీతియగునె?
మాయలోబడి నీ మూర్తి ◆ మరువనగునె?
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ గణికకు విటునిపై • గలుగునే మోహంబు?
కాసులో, మాడలో • గాంచబడక
తల్లిబిడ్డలకష్ట • దశకుచింతించునే?
మంత్రిసానియు కట్న • భ్రాంతిపడక
ప్రజలసౌఖ్యమునకుఁ • బరితెల్లునా రాజు?
పన్నులఁ గైకొను • పాటుగాక
సేవకు కష్టంబు • చింతించునే దొర
తనదులాభంబునే • గనుచుఁగాక

గీ॥ అప్పుదీర్పెడివానికా • తిప్పలెల్ల?
తలచునే గతి ఋణదాత • తనకు కాసు
లోటులేకుండజమపడు • పాటుగాక?
సద్గుణకదంబ జగదంబ శారదాంబ

సీ॥ అర్థగాంభీర్యాన • నలరుచుండుకవిత
కానందమొందెడు • నధికుడొకడు
తేటమాటలనొప్పు • దేబికవిత్వంబు
నాదరించుచునుండు • నాతడొకడు
చిత్రబంధంబుల • జెలగు కవిత్వమే
శ్లేషమంచనుచును • జెప్పునొకడు
కఠినపదంబుల • గ్రాలు కవిత్వమే
హెచ్చటంచును జాల • మెచ్చునొకడు

గీ॥ సరసభావార్థమాధురీ • భరితమైన
కవితకొక్కరుడ లరగా • గలడుగాని
నిన్నునుతిచేయు కయితంబు • నెన్నరెవరు
సద్గుణకదంబ జగదంబ శారదాంబ!

సీ॥ కూటసాక్ష్యము లొసఁగి ♦ కోటి ఘెప్పినవాఁడు
ఘనుఁడయి వీధిఁ ♦ గ్రాలుచుండె;
లంచాలు దిగమ్రింగు ♦ కొంచెపుబుద్ధి ప్రతి
ష్ఠాపన కర్తయై ♦ వాసిగాంచె
ఘాతుకుల నమ్ముచు ♦ నీతిమారుచు వేద
శాస్త్రనటించుచు ♦ భక్తి విఱ్ఱ
వీగుచుఁ దిరుగాడు ♦ ఛెనువాఁడె పెద్దయై
తీరుపులను జెప్పు ♦ దివురు చుండె
గీ॥ అనృతవాదులు లంచగాం ♦ డ్రార్ద్రియైన
కూళలీకలి ప్రబలుచు ♦ గొప్పవారి
ఘనత నడఁగింప! బడుపాట్లు! ♦ కంటె తల్లి!
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౭౯

సీ॥ తమవి గానుండెదు ♦ తగవులలో దిగి
కాలంబు నెట్టలో ♦ గడుపు చుంద్రు
పెరవారి తగవుల ♦ పెంపొనరించుచు
దుశ్చింతలోఁ బడి దొర్లుచుంద్రు
తప్పుపత్రింబులఁ ♦ దగ సృష్టి జేయుచు
గక్షల బెంచగా ♦ గ్రాలుచుంద్రు
ఒకరిపై చాడీల ♦ నొకరితో దెల్పుచు
గుత్సితమతులయి ♦ కులుకుచుంద్రు
గీ. నీతివర్తన మెల్లను ♦ మాతగలిపి
పాపకార్యంబు లొనరింప ♦ బాటువడుచు
నిన్ను ధ్యానించు టెరుగరు ♦ నీచులవని
సద్గుణకదంబ! జగదంబ! శారదాంబ! ౮౦

సీ॥ అప్పు గైకొని వెళ్ళి • పెంపొందుచుండి
ఋణస్థ చేయుక • గొణుగుకొనును
పెండ్లి యయ్యెడు దాక • ప్రేమించి పెద్దల
తప్పుట విడనాడ • దాటిజూచు
బిడ్డలను గనుదాక • వడవడంకుచునుండి
యాపైని భర్తకే • యాక్షేపించును
రుజ బాయుమట్టుకే • రోగి వైద్యుని వేడు
వెండియు లెనిం • గనకుండ దిరుగు
గీ॥ చదువు నేర్పుచు గురువుల కొదిగి యుండి
పిమ్మటను గేలి సేతురే • మమ్మ! ఛాత్రు
లక్కరలు దీర నిరసించు • టర్హమగునె?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ కొనియాడుచుందురే! • కుమతు లెయ్యెడనైన,
పవిత్రకులాచార సం • బంధములను
చవిజూచుచుందురే! • స్వార్థులెయ్యెడ నైన
నుపకారమొసగెడు • సుగుణఫలంబు
దర్శించుచుందురే! • దౌర్భాగ్యులెందైన
సృష్టి నిర్మాణంపు • చిత్రములను
కాంక్షించుచుందురే! • కఠినాత్ము లెపుడైన
ప్రజల కష్టంబులు • బాయుగతులు
గీ॥ మొక్కులిడుదురె? నాస్తికు • లెక్కడేని
నెల్ల జగముల కానంద • మిచ్చునట్టి
భవ్య భవదీయ మూర్తికో • దివ్యమాత!
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ!

సీ॥ పడకటింటను వైన ♦ పదిలెందుట లెట్లు,
సారాయి పాపులో ♦ శాంతమెట్లు?
అంగడివీధిలో ♦ సంయమనిదెట్లు?
రాసలీల శృంగార ♦ రసమదెట్లు?
గాలిలో గల జ్యోతి ♦ కదలకుండుట యెట్లు?
నిట్టివైనను మాయ ♦ నిలుచు టెట్లు?
పాపాత్ముల లోన ♦ జ్ఞానమబ్బుట యెట్లు?
బండలో స్వాతంత్ర్య ♦ భావమెట్లు?
గీ॥ అట్టి మాయామయ సంసార ♦ మందమునిగి
కొట్టుకొనిపోవు నాకిక ♦ కూడ ముక్తి
యెట్లు లభియింప వలయునో ♦ యెరుగనమ్మ?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౬౯

సీ॥ పతి కేగునాడుచు ♦ బరువును విడనాడ
పరమ గయ్యాళియౌ ♦ భార్య యేల?
అన్న వస్త్రాదులనైన ♦ నొసంగక
పెనుబాధలను పెట్టు ♦ పెనిమి టేల
కష్టసుఖంబులు ♦ గనికావలేనట్టి
క్రూరుడౌ యధిపుని ♦ కొల్వదేల?
స్వామికి గీడును ♦ స్వాంతమందెంచెడు
చెడుభటు డొనరించు ♦ సేవయేల?
గీ॥ జాతి కుల గౌరవంబుల ♦ నీటితోడ
నిలుపజాలని కొడుకేల? ♦ నిన్ను భక్తి
గొలువ నేర్పని తండ్రియు ♦ గురువు నేల?
సద్గుణాకదంబ! జగదంబ! శారదాంబ! ౭౦

శారదాంబా శతకము

SL NO. 697

13658